01ATP28F_01ATP28F.qxd 28-05-2025 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 29 మే 2025 పేజీలు : 04

మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల బదిలీ ప్రక్రియలో గోల్ మాల్

బదిలీ ప్రక్రియ నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ .భ్రమరాంబ దేవి(ఫైల్ ఫోటో)

పారదర్శకంగా బదిలీలు నిర్వహించాం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ. భ్రమరాంబా దేవి

హెల్త్ అసిస్టెంట్ల బదిలీలు పారదర్శకంగా నిర్వహించారు ఇందులో ఎలాంటి పొరపాట్లు అవకతవకలకు అవకాశం లేదు అనారోగ్య సమస్యలు స్పౌజ్ కేస్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి వారి కోరుకున్న స్థానాలను కేటాయించాం. ఎలాంటి సిఫార్సులు, అవినీతి పరిగణలోకి తీసుకోలేదు. ఉద్యోగులందరూ సంతోషంగా కౌన్సిలింగ్ లో పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం మే 28 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాలో వివిధ పిహెచ్సిలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల రీడిప్లాయ్మెంట్ (బదిలీ) ప్రక్రియలో గోల్ మాల్ జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి జిల్లా, మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో పని సర్దుబాటు చేసే క్రమంలో జరగిన ఈ బదిలీ ప్రక్రియలో వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు బదిలీలకు సంబంధించి ఇచ్చిన నియమ నిబంధనలకు విరుద్ధంగా బదిలీ ప్రక్రియ సాగింది. రెగ్యులర్ , కాంట్రాక్టు ఉద్యోగుల సీనియార్టీ లిస్టు తయారుచేసి వారిలో అనారోగ్య సమస్యలు , స్పౌజ్ కేస్(జీవిత భాగస్వామి) ఉన్నవారిని తొలుత కౌన్సిలింగ్ ప్రక్రియకు పిలిచి అనంతరం మిగిలిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని నిబంధన విధించారు. ఆ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కూడా సర్కులర్ జారీ చేశారు. అయితే కౌన్సిలింగ్ లోమాత్రం ఇందుకు విరుద్ధంగా రెగ్యులర్ ఉద్యోగులను మొదటి పరిగణలోకి తీసుకొని వారికి అనుకూలమైన స్థానాలను కేటాయించి కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 216 మంది ఎంపీహెచ్ఏలు ఉండగా వారిలో 133 మంది రెగ్యులర్ ఉద్యోగులు కాగా మిగిలిన వారు కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు స్పౌజ్ కేస్ అనారోగ్య సమస్యలు ఉన్నవారితో జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు పెద్ద మొత్తంలో అవినీతికి తెరలేపి సదరు ఉద్యోగులకు అనుకూలమైన స్థానాలు కేటాయించారని కాంట్రాక్టు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. నంద్యాల,నెల్లూరు, కడప,విజయవాడ, కర్నూల్ జిల్లాలలో జరిగిన కౌన్సిలింగ్ ప్రక్రియలో రెగ్యులర్ , కాంట్రాక్టు ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ఉమ్మడిగా సాగగా కేవలం అనంతపురం జిల్లాలో మాత్రం రెగ్యులర్ ఉద్యోగులుకు, కాంటాక్ట్ ఉద్యోగులకు వేరువేరుగా కౌన్సిలింగ్ జరిపారని ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అయినవారికి కంచాల్లో కాని వారికి ఆకుల్లో వడ్డించారనే సామెత ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన జీవో ప్రకారం ఉమ్మడిగా నిర్వహించాల్సిన కౌన్సిలింగ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తమ స్వార్థం కోసం పోలీసుల సహాయంతో ఉద్యోగులను విభజించి కౌన్సిలింగ్ ప్రక్రియ జరిపారని కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీ ప్రక్రియలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులను పోలీసులు బలవంతంగా బయటికి పంపించడంతో కన్నీరు మున్నీరయ్యారు. సాటి ప్రభుత్వ ఉద్యోగులను పోలీసులు వీధి రౌడీలు లాగా బయటికి పంపడం ఏంటని వారు ప్రశ్నించారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే యోగాంధ్ర లక్ష్యం

వేదికపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

యోగాసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, జెసి తదితరులు

శ్రీ సత్య సాయి జిల్లా, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజల శారీరక, మానసిక ఆరోగ్య సంరక్షణ యోగాంధ్ర లక్ష్యమని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలియజేశారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో పుట్టపర్తి లోని విద్యాగిరి రోడ్డు పై పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ వి. రత్న ,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తదితరులు యోగా దినోత్సవ కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని,యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యం పెంపొందించడం, తద్వారా ఆరోగ్యం పై ప్రజలు పెట్టే ఖర్చును తగ్గించడం తోపాటు, ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చులు తగ్గించి అభివృద్ధిని సాధించటం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వివిధ రకాల వృత్తులు, వ్యాపారాలు చేసేవారు యోగ సాధన చేస్తే తమ తమ వృత్తి ఉద్యోగాల్లో మరింత 8నైపుణ్యం సాధించి మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. చిన్న వయసు నుండే యోగ సాధన చేస్తే ఏకగ్రత , జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థిని విద్యార్థులు తమ చదువుల్లో ముందంజ వేస్తారని వివరించారు. అందరికీ యోగాను చేరువ చేయాలనే మంచి లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. జూన్ 21న విశాఖలో నిర్వహించే యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రులు పాల్గొంటారని, అదేరోజు జిల్లాలో లేపాక్షి నందు కొన్ని వేలమంది యోగసనాలు ఆచరించేలా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం సుమారు 2000 మందికి పైగా యోగ సాధకులతో కలసి జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వివిధ శాఖల అధికారులు వేలాది ప్రజలతో కలిసి సామూహిక యోగా సాధన చేశారు. అనంతరం యోగా గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- యోగా మాసాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

యోగాసనాలు చేస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 28 ప్రభాతవార్త

యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగాతో ఆరోగ్యం పదిలంగా వుంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని చెరువు కట్ట వద్దనున్న బ్రహ్మకుమారి ఆశ్రమంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వందలాది సంవత్సరాల నుండి భారతదేశంలో ఇంతమంచి సాధన వుందని, అయితే ఎంతమంది భారతీయులు దీనిని ప్రతిరోజు సాధన చేస్తున్నారు అనే ప్రశ్న వేసుకోవాలని, తాను రోజు యోగా చేస్తానని, క్రికెట్ ఆడతానని, క్రీడలు ఆడకపోయినా రోజు వ్యాయామాలు, యోగా చేస్తానన్నారు. యోగా మాసాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారుల చేత యోగా మాస్టర్ యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిఆర్‌డిఏ పిడి శైలజ, డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బుక్కరాయసముద్రం తహశీల్దార్ పుణ్యవతి, బ్రహ్మకుమారి శారద, బ్రహ్మకుమారి సమూహము, ఆయుష్ అధికారులు డాక్టర్ రామ్‌కుమార్, డాక్టర్ భాస్కర్, వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురురాజా, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర, ఎంపిడిఒ, డిఆర్‌డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గడ్డను అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఘనత చంద్రబాబుదే

- మహానాడు సభలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమలో ఫ్యాక్షన్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకలించి అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మహానాడు సభలో బుధవారం ఆయన మాట్లాడుతూ... సీమగడ్డ లో పుట్టిందుకు ఈ ప్రాంత రుణం తీర్చుకోటానికి ప్రత్యేక శ్రద్ధతో ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. నీళ్ళే చూడని, పంటలే పండని ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కియా కార్ల పరిశ్రమ తెచ్చిన శక్తి దేశంలో ఆయనొక్కడికే సాధ్యమన్నారు. అనంతపురం జిల్లాలో పుట్టిన రోజు జరుపుకోటానికి ఆయన ఎక్కువ ఇష్టపడతారనన్నారు. ఓ పుట్టిన రోజున గొల్లపల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభించి మరో పుట్టిన రోజునే నీటిని విడుదల చేశారంటే..అభివృద్ధి పట్ల ఆయన పట్టుదల, చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. సీమ నాలుగు జిల్లాలో ఇదే విధమైన అభివృద్ధి నేడు కనిపిస్తోందంటే ఆయన పట్టుదల, దూరదృష్టి కారణమన్నారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ గడ్డగ పేరుపడి వెనుకబాటు తనానికి చిరునామాగా చెప్పుకొనే రాయలసీమను నేడు సంపద సృష్టి కేంద్రంగా చెప్పుకొనేలా చేస్తున్నార న్నారు. సీమ తలరాతలు మార్చే హంద్రీనీవా పథకం మరో రెండు నెలల్లో పూర్తి స్థాయిలో 3850 క్యూసెక్కుల సామర్థంతో సేవలు అందించడానికి సిద్ధమవుతోందన్నారు. ఆ ఘనత మన నేత చంద్రబాబుదే నని పేర్కొన్నారు. దశా బ్దాలు గా సీమ దుర్భర పరిస్థితులు, వెనుకబాటు తనాన్ని తమ రాజకీయ అవసరాలకు ఎం ్రో ముఖ్య మంత్రులు, మం త్రులు ఉపయోగించి కొన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. దివంగత నేత, స్వర్గీయ నందమూరి తా రక రామారావు సంకల్పం నుం డి పుట్టిన హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేసి వాటి ఫలితాన్ని సీమ జిల్లాలకు అందిస్తున్న గొప్ప దార్శనికుడాయనన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై ఎంతో దూరదృష్టి, పట్టుదల ఉన్న ఆయన నేతృత్వ ంలో పని చేస్తున్నందుకు గర్వపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. వైకాపా పాలనలో ఆగిన అభివృద్ధి నెమ్మదిగా పట్టలెక్కి వేగం పుంజుకొ ంటుం దన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబుల సహకారంతో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు.

ఆర్డీటిపై కేంద్రమంత్రి బండి సంజయ్‌తో

డిల్లీలో రాష్ట్రమంత్రి సత్యకుమార్ యాదవ్ భేటీ

- గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్డీటీకి కేంద్రం సహకారం అవసరం

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా, అనంతపురం జిల్లా కేంద్రంగా గత 55 సంవత్సరాలుగా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి) గురించి మంత్రి సత్యకుమార్ ప్రస్తావించారు. ఈ సంస్థకు సంబంధించి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ ఆక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) అనుమతి పునరుద్ధరణ విషయంలో కేంద్రం సహకారం అవసరమని విజ్ఞప్తి చేశారు. ఆర్‌డిటి సంస్థ ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు, విద్య, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో వేలాది గ్రామాలకు సేవలందిస్తూ అనేకమంది జీవితాల్లో వెలుగు నింపిన ఒక మహత్తరమైన సామాజిక సంస్థగా పేరుపొందిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేశవ్యాప్తంగా నూతన పారదర్శక విధానాలతో ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వంలో కూడా అటువంటి సేవా సంస్థలు మరింత బలోపేతం కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సత్యకుమార్ వినతిని సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖలతో సంప్రదించి అవసరమైన సహకారం అందించేందుకు హామీ ఇచ్చారు. ఆర్‌డిటి వంటి విశ్వసనీయ సంస్థలు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్

ఘనంగా పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అనంతపురం కలెక్టరేట్, మే 28 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జాయిం ట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎన్టీఆర్‌కు చాలా బంధాలు వున్నాయని, ఎన్టీఆర్ రాజకీయ జీవితంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నుండి చాలాకాలం ఎమ్మెల్యేగా పనిచేశారని, ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ ఆయన సేవలందించారన్నారు. ఎన్టీఆర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ కుల్లాయప్ప, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్‌డిసి మల్లికార్జునుడు, డ్వామా పిడి సలీంబాష, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటి డబ్ల్యుఒ రామాంజనేయులు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డిఎండబ్ల్యుఒ రామసుబ్బారెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ రాజగోపాల్, డివిఇఒ వెంకటరమణనాయక్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా పరిషత్ సిఇఒ రామసుబ్బయ్య, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్‌ఖాన్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, తహశీల్దార్లు హరికుమార్, బ్రహ్మయ్య, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

హలో.. నేను మీ జిల్లా కలెక్టర్ మాట్లాడుతున్నా..

- అనంతపురం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి యాదృచ్ఛికంగా పిజిఆర్ఎస్ అర్జీదారునికి ఫోన్

- పామిడి మండల తహసిల్దార్‌కి కాషన్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అదేశం

అనంతపురం కలెక్టరేట్ మే 28 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలు, వాటి పరిష్కారంపై వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాదృచ్ఛికంగా ఓ పిజిఆర్ఎస్ అర్జీదారుడికి జిల్లా కలెక్టర్ ఫోన్ చేశారు.పామిడి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన ఓ అర్జీదారుడు ఈ ఏడాది మార్చి 7వ తేదీన పిజిఆర్ఎస్ లో తాను అప్పాజీపేట సర్వే నంబర్ 178/ బిలో ఉన్న ఏడెకరాల పొలంలో తాటిచెట్లు నాటుకొని జీవనం సాగిస్తున్నామని, వాటిని వేరొకరు ఆక్రమించుకున్నారని అర్జీ అందించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ర్యాండంగా సదరు అర్జీదారుడికి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను జిల్లా కలెక్టర్ అని, మీ భూమి ఎవరు లాక్కున్నారు, వారి పేరు, సర్వేనెంబర్, మీకు భూమి ఎలా వచ్చింది? తాటిచెట్లు వేసిన వారు ఎవరు, ఎన్ని సంవత్సరా నుంచి మీరు సాగులో ఉన్నారు, మీ భూమికి సంబంధించి పట్టా ఉందా, అంటూ అన్ని వివరాలు అర్జీదారుడితో ఆరా తీశారు. అర్జీదారుని ఫోన్ లోనే ఉంచి వీఆర్వో జ్యోతితో జిల్లా కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. మీకు సమస్య గురించి అవగాహన ఉందా, ఏం చర్యలు తీసుకున్నారు అని అడగగా.. సంబంధిత భూమి వాగు, వంకలో ఉందని తెలుపగా, ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం అర్జీదారుడికి చేయడానికి, ఇతరులు చేయడానికి కూడా హక్కు లేదు, ఇంకొకరిని ఎలా చేయనిచ్చారని జిల్లా కలెక్టర్ విఆర్ఓని ప్రశ్నించారు. వారిని అలాగే ఉంచి, వెంటనే పామిడి తహసీల్దార్ తో జిల్లా కలెక్టర్ ఫోన్లో మాట్లాడుతూ అర్జీదారుడు అర్జీ ఇచ్చిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారు, భూమిలో పంట ఎందుకు వేయనిచ్చారు, మీరు ఎందుకు పంట వేసేందుకు వదిలారు, అంటూ వివరాలు ఆరా తీశారు. చట్టం ప్రకారం చేయాల్సిన పనిని చేయాలని తహసీల్దార్ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పొలంలో ఎవరు ఉండడానికి వీలు లేదని, వెంటనే చర్యలు తీసు కోవాలని, ఇందుకు సంబంధించిన నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనందుకు అప్పాజీపేట విఆర్వో జ్యోతి కి సోకాజ్ నోటీస్ జారీ చేయాలని పీజీఆర్ఎస్ తహసీల్దార్ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పామిడి మండల తహసిల్దార్ కి కాషన్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి 22 రోజుల లోపల సంబంధిత భూమిలో ఉన్న ఇద్దరు కూడా భూమిలో ఉండడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పరిటాల సునీత పుట్టినరోజు వేడుకలు

ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పుట్టినరోజు సందర్భంగా రూరల్ మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ పరిటాల సునీతకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్టోర్ డీలర్ కుల్లాయి బాబు, నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

యోగాసనాలు వేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

డి. హిరేహాళ్, మే 28, (ప్రభాతవార్త)

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగాతో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవచ్చని మానవుడు ఆరోగ్యంగా జీవించాలంటే యోగ దినచర్యగా అలవర్చుకోవాలని ఎంపీడీవో దాస్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. యోగాసనాల అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ యోగాతో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని శరీర దృఢత్వం, యుక్తి, మనోనిబ్బరం ఆలోచన శక్తి లాంటివి ఎన్నో సాధించవచ్చని ఎంపిడిఓ తెలిపారు. ఈ యోగా కార్యక్రమంలో యునాని వైద్యులు సాధిదున్నీసా, కంటి వైద్యులు బాల భాస్కర్, పాలనాధికారి బలరాంరావు, ఈ ఓ ఆర్ డి యోగానంద, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, మండల పరిషత్ సిబ్బంది రాఘవ, నారాయణస్వామి, కిరణ్, వెలుగు సిబ్బంది గోపాల్, ఆరోగ్య కార్యకర్తలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

డి. హిరేహాళ్, మే 28, (ప్రభాతవార్త)

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కాలవ ఫౌండేషన్ క్రికెట్ లీగ్ మ్యాచ్ ఆట స్థలం ఆవరణలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు వీరగొండ తిప్పేస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రం కు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ లీగ్ మ్యాచ్ పోటీల్లో పాల్గొన్న టీం సభ్యులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీరుగొండ తిప్పేస్వామి మాట్లాడుతూ నిరుపేదలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు కనీస అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు పాలన సాగించడం జరిగిందని ఆయన కొనియాడారు. ప్రజలు దేవుళ్ళుగా రాజకీయం తెచ్చిన ఘనత మహానేత తెలుగు ప్రజల ఆరాధ్య దైవం మన అన్న దివంగత ఎన్టీఆర్ కే దక్కిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ కార్యకర్తలు మోహన్, క్రికెట్ మ్యాచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భావించారని ఎన్టీఆర్ సేవలను కాలవ కొనియాడారు.

తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి..

ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

కంబదూరు, మే 28, ప్రభాత వార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు బుధవారం తహశీల్దార్ బాలకిషన్ ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ 102 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశ పెట్టిన సంస్కరణలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహ , ఆర్ఐ నాగరాజు, వీఆర్వో లు ,సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవానికి వన్నె తెచ్చిన ఎన్టీఆర్...!

ధర్మవరంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...!

ధర్మవరం, మే 28(ప్రభాతవార్త)

సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ..దేశంలో మె ఎట్టమొదటి సారిగా సంక్షేమ పథకాలను పేదప్రజల ముందుకు తెచ్చిన మహానుబావుడన్నారు. కేవలం 9నెలల్లోనే పార్టీ స్థాపించి అధికారాన్ని చేపట్టి కాం గ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకలించిన మహనీయుడన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ నినాదంతో అనేక సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కూడా రాజకీయచైతన్యం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతపులుసు పెద్దన్న, రేనాటి శీన,చట్టా లక్ష్మీనారాయణ, పఠాన్బాబూఖాన్, రామకృష్ణ, బత్తలగంగాదర్, మహిళానాయకురాళ్లు ముతుకూరుబీబీ, కత్తులసునీత, సునంద,మున్నీ తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం టీడీపీ కార్యాలయం వద్ద కేక్కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

ఘనంగా యన్ టి ఆర్ జయంతి వేడుకలు

బ్రహ్మ సముద్రం మే 28 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలో నీ మండల పరిషత్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు ప్రసంగిస్తూ ఆంధ్ర రాష్ట్రంలో మండలాలను అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వ్యవస్థను అందుబాటులో ఉంచిన ఘనత ఒక్క యన్ టి ఆర్ గారికే వెళ్ళిందని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం అధికారులు యన్ అర్ ఈ జి ఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్ మే 28 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న నాయకులు

మహానేత నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు హిందూపురంలో బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎస్.బి.ఐ. వద్ద ఉన్న నాలుగు సింహాల ఎన్టీఆర్, గురునాథ్ సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల చుట్టూ పూలతో అందంగా అలంకరించారు. సూగూరు

వేడుకల్లో చైర్మన్, కమిషనర్

గేటు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం, సూరప్పకుంట చెరువులో 20 అడుగుల ఎత్తున భారీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూడా పార్టీ నాయకులు జయంతి వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో చైర్మన్ రమేష్‌తోపాటు కమిషనర్ సంఘంశ్రీనివాసులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్టీఆర్‌చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, ప్రెస్ వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

200 మంది పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

టిడిపి నేత మంగేష్ ఔదార్యం

చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు మంగేష్

హిందూపురం మే 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని ఆ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు మంగేష్ సౌజన్యంతో 200 మంది మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను

అన్నదానం చేస్తున్న దృశ్యం

పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ క్యాంప్ కార్యాలయంలో బుధవారం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రాఘవేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఎన్టీఆర్ భవన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించిన దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్ మే 28 ప్రభాతవార్త

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి పార్టీ జెండా ఎగరవేసిన టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన నాయకుడు, సామాన్యులకు సైతం రాజకీయాలను చేరువ చేసిన మహోన్నత శిఖరం, తెలుగుజ్యాతి ఔనత్యాన్ని దశ దిశల వ్యాప్తి చేసిన ధీరుడు, రెండు రూపాయల కిలో బియ్యం అందించి పేదల ఇంట్లో ఆపద్బాంధావుడిల, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాటి ఢిల్లీ పాలకుల గుండెల్లో దడ పుట్టించిన నాయకుడు నందమూరి తారక రామరావు 102 వ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బుధవారం రోజున పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద రామారావు విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించారు.. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అచ్చువల్లి అనిత, పిట్టి వెంకటేషులు, అబ్రహం, మాజీ కౌన్సిలర్లు కృష్ణమోహన్, కోనంకి అమరబిందు, నరసింహులు, అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, బిక్కి గోవిందప్ప, షామీర్, ఇటుకల రామాంజనేయులు, సునీల్, తలారి సత్తి, ఆకుల రెహమాన్, డిష్ రమణ, జయప్ప, నిర్మల, లక్ష్మీ, వసంత, మంజుల, నాగమణి, దొనస్వామి, గౌని మంజునాథ రెడ్డి, అన్వర్, భార్గవ్, మహేష్, విజయ్, రామన్న, రామాంజనేయులు, రమేష్ యాదవ్, ఎరుకల హరి, నాగేంద్ర, వెంకటేషులు, శ్రీరాములు, ప్రసాద్, రమేష్, వడ్డే రమేష్, శ్రీనివాసులు, వెంకీ, నవీన్, పెయింటర్ బాబా, నరేష్, మోహన్, ప్రకాష్, పాపన్న, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి జరుపుకుంటున్న దృశ్యం

ఇంటి స్థలాలు ఇస్తామని డబ్బు వసూళ్లు

రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న బాధితులు

హిందూపురం మే 28 ప్రభాతవార్త

సొంతిల్లు లేని పేదలే టార్గెట్ గా చేసుకొని ఉద్యమాల పార్టీగా చెప్పుకునే రాజకీయ పార్టీకి చెందిన కొందరు భారీ ఎత్తున డబ్బులు వసూలు చేశారని ఇప్పటికే తీవ్ర ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ ఉదంతం మరో మలుపు తిరిగింది. మున్సిపాలిటీ శివారు ప్రాంతంలోని ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 21 లో ఇంటి జాగా కోసం డబ్బులు ఇచ్చి మోసపోయామని తెలుసుకున్న బాధిత మహిళలు బుధవారం రెవెన్యూ కార్యాలయానికి వచ్చి అధికారుల వద్ద తమ గోడును వెళ్ళబోసుకున్నారు. డిప్యూటీ తాహసిల్దార్ మైనుద్దీన్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒక్కొక్కరు రూ.8నుంచి 15వేల వరకు సంబంధిత నాయకులకు ఇవ్వడం జరిగిందని, అయితే కొందరికే ఆ స్థలంలో గుడిసెలు వేసుకునేందుకు జాబితా రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లల్లో కూలి పని చేసుకునే వారితోపాటు ఎంతోమంది పేదల నుంచి డబ్బులు వసూలుచేసి అన్యాయంచేశారని ఆక్రోశం వ్యక్తంచేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి కారకులపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మండల కేంద్ర మైన లేపాక్షిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్‌లో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైందన్నారు. ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇళ్లు లేనివారికి ఇళ్లు తదితర పథకాలను దేశంలోనే మొట్ట మొదటిగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌అన్నారు. సామాన్య ప్రజలకు రాజకీయాలను పరిచయం చేశారన్నారు. ప్రజలవద్దకే పాలనపేరుతో అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకే తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన మాలక్కకు టిడిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు సర్పంచు సిద్ధార్థ, నాగలింగారెడ్డి, వీరశేఖర్, మాజీ సర్పంచు మూర్తి, మండల సమైక్య అధ్యక్షులు అరుణ, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ సిరివారం కిష్టప్ప, వెంకటేష్, గోవిందు, డిష్ మంజు, షెక్షా, డైరీ శ్రీరామప్ప, రఫిక్, ఎన్.బి.కె మూర్తి, నాగరాజు, ఆదినారాయణరెడ్డి, కొండూరు అశ్వర్థ, లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి పంచాయతీ కార్యదర్శిగా నాగరాజు బాధ్యతలు

కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త

లేపాక్షి పంచాయతీ కార్యదర్శిగా నాగరాజు బుధవారం పదవీబాధ్యతలు చేపట్టారు. కంచిసముద్రం పంచాయతీ గ్రేడ్-3 కార్యదర్శిగా నాగరాజు పనిచేశారు. అతనికి గ్రేడ్-2 కార్యదర్శిగా పదోన్నతి లభించడంతో లేపాక్షి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

గుత్తి, మే 28 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో బుధవారం టిడిపి, కమ్మ సేవా సంఘం, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో యుగపురుషుడు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రం మిట్ట వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి తహశీల్దార్ ఓబులేసు, సిఎస్‌డిటి సూర్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, సిబ్బంది ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టిడిపి కార్యకర్తలు, కమ్మ సేవా సంఘం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని వారు పేర్కొన్నారు.

మహానాడులో మేము సైతం అంటున్న గోరంట్ల తెలుగు తమ్ముళ్లు

గోరంట్ల, మే 28 ప్రభాతవార్త

కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి మహానాడు సమావేశంలో గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో గోరంట్ల మండలానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, భరత్‌కుమార్, భార్గవ్, జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి నాయకులు గిరిధర్‌గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే సమావేశం మహానాడు అవుతుందని దాదాపు ఈ సమావేశాలకు ఐదు లక్షల మంది హాజరు కాబోతున్నారని ఈ మహానాడు కార్యక్రమం ప్రతి కార్యకర్తలో నూతన ఉత్సాహాన్ని నింపుతోందని ఆయన పేర్కొన్నారు.

మహానాడు కార్యక్రమంలో గోరంట్ల నాయకులు

ఉరవకొండ మండలానికి 1,700 క్వింటాళ్ల వేరుశెనగ కేటాయింపు

-విలేఖరులతో మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త

మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఖరీఫ్ పంట కాలానికిగాను రైతులు సాగు చేసుకోవడానికి మండలానికి 1,700 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనకాయల కేటాయింపు జరిగిందని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో వివరాలు వెల్లడించారు. 1,700 క్వింటాళ్లలో కే6 రకం 1,500 క్వింటాళ్లు, కేఎల్ 1812 రకం 100 క్వింటాళ్లు, టీసీజీఎస్ 1694 రకం 100 క్వింటాళ్లు కేటాయింపు జరిగిందన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 3 బస్తాలు (90 కేజీలు) విత్తనకాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర ఎకరానికి ఒక బస్తా, అర ఎకరం నుండి ఎకరానికి 2 బస్తాలు, ఎకరం నుండి ఎన్ని ఎకరాలు ఉన్నా 3 బస్తాలు విత్తనకాయలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కె6, టీసీజీఎస్ 1694 రకాల విత్తనకాయలు క్వింటాల్ పూర్తి ధర 9,300 రూపాయలుకాగా 40శాతం రాయితీ 3,720 రూపాయలుపోనూ రైతు 5,580 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కెఎల్ 1812 రకం విత్తనకాయల పూర్తి ధర 8,200 రూపాయలుకాగా ఇందులో 40శాతం రాయితీ 3,280 రూపాయలుపోనూ రైతు 4,920 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. విత్తన పంపిణీ తేదీలు ఇంకా ఖరారు కాలేదన్నారు. మండలంలో ఖరీఫ్ పంట కాలంలో వేరుశెనగ సాగు సాధారణ విస్తీర్ణం 20వేల ఎకరాలుకాగా ఈ ఏడాది 11వేల ఎకరాల వరకు సాగయ్యే అవకాశం ఉందని ఏవో జి.శుభకర్ వివరించారు.

మున్సిపల్ కౌన్సిలర్‌కు మాతృవియోగం

హిందూపురం మే 28 ప్రభాతవార్త

నివాళి అర్పిస్తున్న దీపిక వేణురెడ్డి

వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ రామచంద్ర మాతృమూర్తి బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకొని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జేబీవుల్లా, ఆసిఫ్, ఇతర కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు రామచంద్ర ను పరామర్శించి ఓదార్చే ప్రయత్నం చేశారు.

స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దీక్షలు విరమించం...!

8వ రోజు రిలేదీక్షలు నిర్వహించిన ప్లంబర్స్...!

రిలేదీక్షల్లో పాల్గొన్న ప్లంబర్స్ కార్మికసంఘం, ఏఐటీయూసీ నాయకులు

ధర్మవరం, మే 28(ప్రభాతవార్త)

650.2లో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ప్లంబర్స్, కార్మికసంఘం, ఏఐటీయూసీ నాయకులు ఎనిమిదవ రోజు బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఆర్డీఓ మహేశ్ స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్షలు విరమించమని ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు బీష్మించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత రెండు నెలలుగా పట్టణంలోని 650.2లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటిని విచారణ చేపట్టాలని ఉద్యమాలు చేపట్టామన్నారు. ఆవినీతి అక్రమాలపై ఏ ఒక్క అదికారి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్మికులను మాత్రం ప్రభుత్వం అధికారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిసు న్నారన్నారు. దొంగపట్టాలను రద్దు చేసి అరులైన ప్లంబర్స్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకపోతే రాబోవు కాలంలో అదికారుల్ని రోడ్డుమీదకు తీసుకువచ్చేవిధంగా సీపీఐగా ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరంగా చేస్తామని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ కార్మికసంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్ కార్మికసంఘం అధ్యక్షులు గోవిం దరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, తాజుద్దీన్, సురేంద్ర, మసూద్, చిన్న, నాగేంద్ర, శ్రీనివాసులు. మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

-ఆసుపత్రిలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి

-కరోనా వదంతుల నేపథ్యంలో వైద్యులు బాధ్యతగా మెలగాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

గుంతకల్లు, మే 28 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో నెలకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ అన్నారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో పాటు అనేక సమస్యలు తమ పరిశీలనలో గుర్తించడం జరిగిందన్నారు. 20 మంది నర్సులకు గాను కేవలం పది మంది మాత్రమే పనిచేస్తున్నారన్నారు. అలాగే నిపుణులైన వైద్యులను డిప్యూటేషన్లపై ఇతర ప్రాంతాలకు పంపుతున్నారని పేర్కొన్నారు. కరోనా వదంతుల నేపథ్యంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్యులు కూడా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రధానంగా ప్రతిరోజు 800కు పైగా వున్న ఓపి 400కు ఎలా పడిపోయిందని ఆయన ప్రశ్నించారు. ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్ ఇక్కడికి వచ్చే రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపుతున్నట్లు ఆరోపణలు వున్నాయన్నారు. 100 పడకలున్న ఆసుపత్రిని కేవలం వైద్యుల నిర్లక్ష్యం కారణంగా 50 పడకలు మాత్రమే ఉపయోగంలో వుండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుపత్రిలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సక్రమంగా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు ప్రసాద్, నూర్, నాగేంద్ర తదితరులు వున్నారు.

05ATP28_05ATP28.qxd 28-05-2025 PM 11:07 Page 1

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

యల్లనూరు, మే 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా భారత దేశానికి సుపరిచితునిలా నిలిచారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా అనాడు చేసిన అనతి కాలంలోనే దీర్ఘకాలికంగా బడుగు బలహీన వర్గాల మేలుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, సదాశివారెడ్డి, రామచంద్రరెడ్డి, దొడ్లో సుబ్బారాయుడు, వీరభూషణ్, దొడ్లో హనుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు

నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయం

యల్లనూరు, మే 28 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం నుండి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఇందులో భాగంగా 30, 31వతేదీల్లో వేడుకలకు హాజరయ్యే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. వేడుకల్లో భాగంగా 29న గురువారం ఉదయం గంగా నయనము, గోపూజ, గణపతిపూజ, యాగశాలప్రవేశం, కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ మహామంగళహారతి, సాయంత్రం అంకురారోహణ, మూల మంత్ర జపాదాలు, వేదపారణము, తదితర పూజలు నిర్వహించనున్నారు. 30న శుక్రవారం ధ్వజస్తంభప్రతిష్ఠ, సాయంత్రం మూలవిరాట్టు గ్రామోత్సవం, ప్రదోష కాలపూజ, తదితర పూజలు నిర్వహించనున్నారు. 31వతేదీ శనివారం ఉదయం యంత్రప్రతిష్ఠ, బింబప్రతిష్ఠ, శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బింబదర్శనము తదితదర పూజా కార్యక్రమాలను వేదపండితులు అర్చకం లక్ష్మీనారాయణప్రసాదుశర్మ, వజ్జల శేషగిరిశర్మలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

కిసాన్ మోర్చ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

- కిసాన్ మోర్చ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్‌మోర్చ నాయకులు

కదిరి, మే 28 ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదిన భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని కిసాన్‌మోర్చరాయలసీమ రీజనల్ ఇన్‌చార్జ్ చింతా శరత్‌ఖుమార్ పిలుపునిచ్చారు. స్థానిక రోడ్లు, భవనాల అధితి గృహంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30న పట్టణంలోని ఎన్టీఓ హోంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సత్యసాయ ఇజిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి హాజరవుతారన్నారు. సమావేశంలో కేశవరెడ్డి, సమీవుల్లా, కృష్ణ, వేమనారాయణ, శేఖర్‌లు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లను తనిఖీ చేసిన తహశీల్దార్

తాడిపత్రిటౌన్, మే 28 ప్రభాతవార్త

సినిమా థియేటర్‌ను తనిఖీ చేస్తున్న తహశీల్దార్

తాడిపత్రి పట్టణంలోని సినిమా థియేటర్లను బుధవారం తహశీల్దార్ రజాక్‌వలి తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలియచేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని సాయి తేజ, శ్రీలక్ష్మీనారాయణ, దాదా థియేటర్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా థియేటర్ల నిర్వహణ, టాయిలెట్ల సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే టికెట్లు విక్రయించాలని యాజమాన్యానికి తెలియచేశారు. అలాగే తినుబండారాల నాణ్యతను పరిశీలించి వీక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన యాజమాన్యానికి తెలియచేశారు.

గురుకులం ప్రవేశ పరీక్షల్లో సత్తాచాటిన విజన్ విద్యార్థులు

ప్రతిభ చూపిన ఇషానారెడ్డి, వి.తేజస్విని, డి.సిరింతాజ్

యాడికి, మే 28 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో 4వ తరగతికి చెందిన విద్యార్థులు ఎస్.ఇషానారెడ్డి 91/100 మార్కులు, డి.సిరింతాజ్ 91/100 మార్కులు సాధించి స్టేట్ 11, 12 ర్యాంకులు సాధించడం జరిగింది. అలాగే వి.తేజస్విని 88/100 మార్కులతో 29వ ర్యాంకు, పి.హరిని 86/100 మార్కులతో 57వ ర్యాంకు, వి.దేవేస్‌కుమార్ 85/100 మార్కులతో 77వ ర్యాంకును, కె.కేదార్నాథ్ 85/100 మార్కులతో 125 ర్యాంకును, వి.యోగేష్ లక్కీ 84/100 మార్కులతో 158వ ర్యాంకును, సి.తేజప్రతాప్ 82/100 మార్కులతో 231 ర్యాంకును సాధించారు. వారి ప్రతిభ పట్ల విజన్ పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి సచివాలయాల పరిధిలో యోగా ఛాంపియన్ పోటీలు

- నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వినతి

కమిషనర్ బాలస్వామి

అనంతపురం, మే 28 ప్రభాతవార్త

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో ఉన్న సచివాలయాల స్థాయిలో నిర్వహించే యోగా ఛాంపియన్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ బాలస్వామి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జూనియర్ విభాగంలో 10 నుండి 18 సంవత్సరాలు వయస్సు కలిగినవారు గరుడాసనం, గర్భాసన, చక్రాసన, అకర్ణధనురాసన, బకాసన, అలాసన కార్యక్రమాలు యువ విభాగంలో 10 నుండి 35 సంవత్సరాలు వయస్సు కలిగినవారు గరుడాసన, ప్రశ్వాసన, కోనాసన, పచ్చిమొత్తానాసన, మత్స్యాసన,మత్తేంద్రాసన, బాలసన కార్యక్రమాలు, అలాగే సీనియర్ విభాగంలో 35 సంవత్సరాలు పై బడిన వారికి గరుడాసన, అర్ధపద్మసన, పచ్చిమొత్తనాసన, మత్స్యాసన, బద్దవత్సాసన, హలాసన, చక్రాసన కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఈ ఆసనాలు బుధ, గురువారాలలో నిర్వహించబడతాయని ఇందులో విజేతలకు జూన్ 2 నుంచి 7 వరకు నగరస్థాయిలో పోటీలు ఉంటాయని, ఇందులో విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారన్నారు. కావున ఉత్సాహవంతులు మీ పరిధిలోని సచివాలయ సిబ్బందిని సంప్రదించి పేరు నమోదు చేసుకొని, పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిడి

కూలీలతో మాట్లాడుతున్న ఏపిడి పుల్లారెడ్డి

పుట్లూరు, మే 28 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఏపిడి పుల్లారెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా పుట్లూరు మండలంలోని తక్కళ్లపల్లి, ఎస్.గూడూరు, తదితర గ్రామాల్లో ఏపిడి పుల్లారెడ్డి పర్యటించి ఉపాధి హామీ కూలీల పని దినాలు, తదితర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ నరేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్లు రామాంజి, ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రిక పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, మే 28 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు కడ్డీల నాగేంద్ర, వడ్డే మహేష్, బ్రదర్ రాజు, ఆయన అభిమానులు అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు ఎంతోమంది ఆకలితో అలమటిస్తూ తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్న వారు ఎంతో మంది వున్నారని అలాంటి అంతర్జాతీయ ఆకలి దినోత్సవం సందర్భంగా నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఆశ్రమంలో భోజనాలు పెట్టడం సంతోషకరంగా వుందన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఓబుళదేవరచెరువు, మే 28, ప్రభాతవార్త

ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

మండల పరిధిలోని కొండక మర్లలో బుధవారం మాజీ ముఖ్య మంత్రి, దివంగత నేత నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోయారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సామాజిక న్యాయం, పరిపాలనా వికేంద్రీకరణ, పలు సంస్కరణలతో నూతన ఒరవడిని తీసుకువచ్చారన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ ఎన్టీఆర్ పేరు వినిపిస్తూనే ఉంటుందన్నారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో కడపలో నిర్వహిస్తున్న మహానాడుకు నాయకులు జాకీర్ అహ్మద్, లక్ష్మీపతినాయుడు, ఇడగుట్ట ఆంజనేయులు, షమూన్, గంగులప్ప, షానవాజ్, బాలక్రిష్ణారెడ్డి, సంగాల శ్రీనివాసులు, చన్నకేశవులు, జయచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వినోద్‌నాయుడు తదితరులు బయలుదేరి వెళ్లారు.

మందక్రిష్ణ మాదిగ స్వాగతం పలుకుదాం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, మే 28, ప్రభాతవార్త

పద్మశ్రీ పురస్కారం అందుకుని ఈ నెల 31న వరంగల్‌కు వస్తున్న మంద క్రిష్ణ మాదిగకు ఘనస్వాగతం పలికేందుకు మాదిగలు పెద్ద ఎత్తున తరళిరావాలని సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పలక ఆంజనేయులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మాదిగ జాతి అభ్యున్నతికి మందక్రిష్ణ చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం ఇచ్చిందన్నారు. పద్మశ్రీ పురస్కారం అందుకుని తొలిసారి తెలుగు ప్రజలను కలిసేందుకు వస్తున్న మందక్రిష్ణకు స్వాగతం పలికేందుకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎమ్ఈఎఫ్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు రాయుడు, పుట్టపర్తి, కదిరి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమార్, విశ్వనాథ్, అమడగూరు, ఓడిసి మండలాల అధ్యక్షులు గంగులప్ప, రామాంజినేయలు, ఉపాధ్యక్షులు ఆశోక్, కార్యదర్శి లక్ష్మీపతి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఓడిసి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా షాను

ఓబుళదేవరచెరువు, మే 28, ప్రభాతవార్త

ఓడిసి గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షుడి కెఎస్ మమూద్‌అలీ (చికెన్ షాను)ని నాయకులు ఎకగ్రీవంగా ఎంపిక చేశారు. కన్వీనర్ జయచంద్ర, జడీ ్పటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డిల సమక్షంలో బుధవారం గ్రామ కమిటీ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఉపాధ్యక్షుడు బాబాసాహెబ్‌పల్లికి చెందిన లక్ష్మీనరుసు, ప్రధాన కార్యదర్శిగా ఆకుతోటపల్లి శివప్పతో ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నల్లమాడ మే 28 ప్రభాతవార్త

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశవ్యాప్తంగా తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎనలేని కృషి చేశారన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు రాష్ట్రాలను దేశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే పరిపాలన విధానంలో నమూల మార్పులు జరిగి సామాన్యుల చెంతకు ప్రభుత్వ పథకాలు చేరడం ప్రారంభం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టి నాగభూషణం నాయుడు, కొట్ల మంజునాథరెడ్డి, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మన్న, భువనేశ్వర్ రెడ్డి,కిరణ్, రవీంద్ర, హోటల్ రామయ్య, అగ్గి రాముడు, చాందు తదితరులు పాల్గొన్నారు.

బండలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు

నల్లమాడ మే 28 ప్రభాతవార్త

బండలు తొలగించిన దృశ్యం

మండల పరిధిలోని సానెవారిపల్లి చెందిన ఈడగుట్టు సత్యం తన ఇంటి ప్రాంగణంలో ఉన్న నల్లబండలను ధ్వంసం చేశారంటూ బుధవారం పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు ఈడ గట్టు సత్యం మాట్లాడుతూ ఉపాధి కోసం గత 10 సంవత్సరాల క్రితం బెంగళూరుకు కుటుంబ సభ్యులతో కూలి పనుల కోసం వలస వెళ్లి జీవనం సాగిస్తున్నానని, ఇంటి వద్ద తల్లి వెంక టమ్మ మాత్రమే ఉందన్నారు. అయితే ఈ నెల 24వ తేదీన అదే గ్రామానికి చెందిన నాగప్ప,పెద్దక్కలు వచ్చి ఇంటి ముందు ఉన్న నల్లబండలను ధ్వంసం చేస్తుండగా ఇంట్లో ఉన్న మా తల్లి ఎందుకు ధ్వంసం చేస్తున్నా రంటూ ప్రశ్నించడంతో తల్లి వెంకటమ్మ పై దౌర్జన్యం చేసి నానా దుర్భాసలాడి దాడి చేసి బండలు తొలగించారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని నాకు ఫోన్ ద్వారా తెలియజేయడంతో గ్రామానికి వచ్చి తన ఇంటి వద్ద జరిగిన విషయాన్ని గ్రామ పెద్దలకు తెలియజేయడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశానని, తన ఇంటి ముందు బండలను తీసివేసిన వారిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని బాధితుడు సత్యం కోరాడు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

జయంతి వేడుకల లో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు.

నల్లచెరువు మే 28 ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఎన్టీఆర్ స్తూపం నందు మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో.102. వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తో కలిసి జయంతి వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను. నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 43 సంవత్సరాల క్రితం నుండి భారతదేశం లోని చైతన్యాన్ని సృష్టించి తెలుగుదేశం పార్టీ స్థాపించారని తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిఅని పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేద ల ఇంట్లో ఆపద్బాంధవుడిగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా పార్టీని ముందుకు నడిపించిన మహా నీయుడని రాబోయే రోజుల్లో మన తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ప్రజలందరికీ తోడుగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకెళ్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దాదం శివారెడ్డి, మాజీ ఎంపీపీ మాబు సాహెబ్, అబ్దుల్ ఖాదర్, బషీర్ అహమ్మద్. నాగభూషణ నాయుడు. రామ్మోహన్, సతీష్ నాయుడు. గుప్త ప్రసాద్ నాయుడు, రామ్మోహన్. పలువురు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలం మాధవరెడ్డికి మాతృ వియోగం

- మాధవరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి.

నల్లచెరువు మే 28 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి

మండలం పరిధిలోని తలపర్లవాండ్ల పంచాయతీ, ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలం మాధవరెడ్డి తల్లి పోలం నారాయణమ్మ (85) మంగళవారం అనారోగ్యం తో మృతి చెందారు. మాధవరెడ్డి తల్లి మృతి చెందిన విషయం తెలుకున్న మాజీ ఎమ్మెల్యే కడపల మోహనరెడ్డి బుధవారం మాధవరెడ్డి గృహానికి చేరుకొని మృతురాలికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం మృతురాలి కుటుంభ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నల్లచెరువు మండలం వైయస్సార్ సిపి పార్టీ కన్వీనర్ మాజీ సర్పంచ్ మండెం రవికుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,పూలకుంట మాజీ సింగల్ విండో డైరెక్టర్ గోవింద రెడ్డి,మాజీ సింగల్ విండ్ మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి,మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి,ఉప్పార్లపల్లి బాబా ఖాన్,సూర్య శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,సిద్ధారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ బలవన్మరణం

నల్లచెరువు, మే 28 ప్రభాతవార్త

ఉరి వేసుకున్న మృతి చెందిన సుధాకర్

సుధాకర్ ఫైల్ ఫోటో

మండల కేంద్రంలో బీసీ కాలనీ నివాసముండే సుధాకర్(38) ఇంట్లో ఎవరూ లేరు సమయంలో పైకప్పుకు ఉరివేసుకొని మృతి చెందారని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై మక్బూల్ అహ్మద్ తోటి సిబ్బంది సంఘటన పరిశీలించారు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కొద్దిరోజులుగా కొంతకాలం నుండి వెన్నె నొప్పితో బాధపడుతూ మనస్థాపానికి గురై బ్నలమరణ. ని కి పాల్ప పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఎస్సై మక్బూల్ అహ్మద్ కేసు నమోదు చేసుకొని మృతుని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కార్యకర్తలు ప్రజల సంక్షేమానికి పాటుపడిన వ్యక్తి ఎన్టీఆర్

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

తలుపుల, మే 28, ప్రభాతవార్త

కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పాలనంటే ఎలా ఉంటుందో నేర్పించిన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. పేదవాడికి కడుపు ఎండకూడదనే ఉద్దేశంతో రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారు. పాలన పరంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ముఖ్యంగా పేదలకు కూడు గుడ్డ గూడు వీటిని ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందాడు. తెలుగు జాతి ఆత్మగౌరాన్ని, కీర్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లి, చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్, కో కన్వీనర్ రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, శ్రీనివాసులు, భార్గవ్ రెడ్డి, ఓబుల రెడ్డి, డి గంగరాజు, శంకర, రామ్మోహన, ఆజంతుల్లా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసనాలు వేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

యోగాసనాలు చేస్తున్న దృశ్యం

తలుపుల, మే 28, ప్రభాతవార్త

యోగాతో శారీరక, మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం కాపాడుతుందని, అవయవాలు ఉన్నంతవరకు ఆసనాలు వేయడంతో,ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తాసిల్దార్ రెడ్డి శేఖర్, ఎంపీడీవో హసీనా పేర్కొన్నారు. యోగ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం జూనియర్ కళాశాల ఆవరణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే యోగాను ఖచ్చితంగా చేయాలన్నారు. యోగ కేవలం మానసిక ఆరోగ్యానికే కాకుండా శరీర దృఢత్వానికి దోహదపడుతుందన్నారు. యోగాసన ఏదో ఒక రోజే పరిమితం కాకుండా తన జీవన సైనిలో భాగంగా చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అమడగూరు, మే 28 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయాల్లో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించి అనేక పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల వారికి జీవితాంతం తన పేరు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ప్రతి ఒక్క కుటుంబానికి సేవలు అందించారని అలాంటి మహనీయుని జయంతి వేడుకలను మనం అందరూ జరుపుకోవడం చాలా సంతోషకరమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రామనాథరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ మహేశ్వర్‌రెడ్డి, విఆర్ఒలు మహేంద్రప్రసాద్, లక్ష్మీనరసయ్య, హరినాథ, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, విఆర్ఏలు శివరామిరెడ్డి, ఆపరేటర్లు రమేష్, మంజునాథ, టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, బోరంజి, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, ఏఒ జూనియర్ అసిస్టెంట్ రంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాంజులు, గురువర్ధన్‌రెడ్డి, రంగప్ప, మహబూబ్, పేరవాండ్లపల్లి కిష్టప్ప, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జోరు అందుకున్న బిల్లూరు వారపు సంత

సంత నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, మే 28 ప్రభాతవార్త

బిల్లూరు వారపు సంత స్థల మార్పిడితో వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా గ్రామ పెద్దలు, అధికారుల నిర్ణయంతో బస్టాండ్‌లో వారపు సొంత జరపాలని నిర్ణయించడంతో వారపు సొంతలో దుకాణాలు ఏర్పాటు చేయడంతో అటు దుకాణదారులు ఇటు కొనుగోలుదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బిల్లూరుకు ఒక కిలోమీటర్ దూరంలో వారపు సంత పెట్టడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు రాకపోవడంతో గత ఆరు నెలలుగా బాగా నష్టపోయామని వారు పేర్కొన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన మండల నాయకులు

మహానాడుకు తరలివెళుతున్న మండల టిడిపి నాయకులు

పుట్లూరు, మే 28 ప్రభాతవార్త

కడపలో జరుగుతున్న మహానాడుకు పుట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం పెద్దఎత

04ATP28_04ATP28.qxd 28-05-2025 PM 10:55 Page 1

మహానాడులో అనంత టిడిపి నేతల ఆనంద హేల

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

కడపలో జరుగుతున్న తెలుగుదేశం రాష్ట్ర మహానాడు కార్యక్రమంకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి పెద్ద ఎత్తున, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజర య్యారు. 14 శాసనసభ స్థానాల నుంచి ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఇద్దరు మంత్రులు, పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు హాజర య్యారు.. మహానాడు కార్యక్ర మానికి హాజరైన నేతలు కార్యకర్తలు సంబంధించి కొందరి దృశ్యాలు ఇవి..

పేదల గుండె చప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 28 ప్రభాతవార్త

పేదల గుండె చప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం.. ప్రజలే నా దేవుళ్లు..అన్న నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్న తరుణంలో పేదలకు అండగా ఉండాలన్న కంసల్పంతో ఎన్టీఆర్ ముందుకు వచ్చి పార్టీని స్థాపించడం వల్ల ఎందరో వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాధికారం వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారాలోకేష్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ చైర్పర్సన్ భర్త, టిడిపి నేత బాహుద్దీన్, వైస్‌చైర్మన్లు రాజశేఖర్ ఆచారి, సుధారాణి, కౌన్సిలర్లు రంగారెడ్డి, జీలాన్, కళ్యాణ్, ఫయాజ్, ఆల్ఫా ముస్తఫా తదిత రులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కౌన్సిలర్లు

కడప మహానాడు కార్యక్రమంలో ఘనంగాఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు

- పరిటాల శ్రీరామ్ ద్వారా స్వీట్ తినిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వీట్లు తినిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు కార్యక్రమంలో బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. ఎమ్మెల్యే సునీత జన్మదిన కార్యక్రమాన్ని ముందుగా ఉదయం ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్.. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఉదయం 7.30 గంటల నుంచి 9.30 వరకు విడిది కేంద్రంవద్ద అభిమానుల తాకిడి కనిపించింది. అనంతపురం జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పరిటాల అభిమా నులు, టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత మహానాడు వేదిక పై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే సునీత సీఎం ఆశీస్సులు తీసుకున్నారు. స్వీట్ తీసుకుని పరిటాల శ్రీరామ్ చేతుల మీద ఎమ్మెల్యే సునీతకు తినిపించారు. ఈ సన్నివేశాన్ని చూసిన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు కేకలు వేస్తూ తమ ఆనం దాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిశారు. ఆయన ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికగానే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, టీడీపీ అధ్యక్షులు పల్లా, రాష్ట్ర మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆనం, భరత్, అచ్చన్నాయుడు సచ హర ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున కలిసి ఎమ్మెల్యే సునీతకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంత మంది మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంత పెద్ద కుటుంబాన్ని నాకు అందించిన తన భర్త పరిటాల రవీంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే అభిమానం తన బిడ్డ శ్రీరామ్ పై చూపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె ఒకింత ఉద్వేగంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.

అందరి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- మైనార్టీలకు పెద్ద పీట వేస్తోంది టిడిపినే - అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కందికుంటకు రుణపడి ఉంటాం
- తమపై వ్యక్తమైన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా అందరి సమన్వయంతో ముందుకు వెళ్తాం
- నూతన చైర్పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్

పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు

కదిరి, మే 28 ప్రభాతవార్త

అందరి సహకారంతో కదిరి మున్సిపాలిటీని అభివృద్ధి పతంలో వెళ్లే విధంగా చొరవ తీసుకుంటామని కదిరి నూతన మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్ తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కదిరి మున్సిపల్ చైర్పర్సన్‌గా దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్‌లుగా సుధారాణి, రాజశేఖర్ ఆచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విధితమే. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్పర్సన్ ఛాంబర్‌లో నూతన చైర్పర్సన్ దిల్షాదున్నిసా వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర్ ఆచార్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు వీరిని వేద పండితులు, మున్సిపల్ మత గురువులు ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమపై వ్యక్తమైన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు అధికారులు, కౌన్సిలర్ల సహకారంతో కదిరి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు రుణపడి ఉంటామని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ ఫలాలను ప్రతి పేదవానికి అందే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పట్ల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం చైర్పర్సన్, వైస్ చైర్మన్లకు అధికారులు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి చైర్పర్సన్ దిల్షాదున్నిసా, టీడీపీ నాయకులు బాహుద్దీన్, వైస్ చైర్మన్లు రాజశేఖర్ ఆచారి, సుధారాణి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత బాహుద్దీన్ మాట్లాడుతూ.. తెలుగువారి సత్తా ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పుట్టిన రోజు వేడుకలను అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడని తెలుగుజాతి ఉన్నంత వరకు ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు దశాదిశ నిర్దేశిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవింద్, చిరంజీవి, రాము, వేణు,ఫిరోజ్, జావిద్, శివ, ఎర్రాగప్ప,సుదర్శన్, సతీష్ కుమార్‌రెడ్డి, కళ్యాణ్, రమేష్ నాయుడు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన ము నివాళి అర్పించిన దృశ్యం

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేసిన నాయకుడు, సామాన్యులకు సైతం రాజకీయాలను చేరువ చేసిన మహోన్నత శిఖరం, తెలుగుజ్యాతి ఔనత్యాన్ని దశదిశల వ్యాప్తి చేసిన ధీరుడు, రెండు రూపాయల కిలో బియ్యం అందించి పేదల ఇంట్లో ఆఎద్బాండావుడిల, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాటి ఢిల్లీ పాలకుల గుండెల్లో దడ పుట్టించిన నాయకుడు నందమూరి తారక రామరావు అని ఏ. నారాయణపురం గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు తెలిపారు. ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, డిపిఓ ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రప టానికి పూలమాలలు వేసి, ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జస్వంత్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ తనిఖీ

వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీ లోని జస్వంత్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను మండల వ్యవసాయ అధికారి జే.శశికళ తనిఖీ చేశారు. వేరుసెనగ బస్తా తూకం వేసి పరిశీలించి అనంతరం వేరుశనగ మొలక శాతాన్ని లెక్క కట్టి సెల్లింగ్ శాతాన్ని పరిశీలించి,ఆ తర్వాత ఆకు తోటపల్లి గ్రామ రైతు సేవా కేంద్రములోని వేరుశనగ కాయలను పరిశీలించి రైతులతో చర్చిం చారు.ఈ కార్యక్రమంలో జస్వంత్ సీడ్ ప్రాసెసింగ్ యూ నిట్ ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనాత్ రెడ్డి,సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ మేనేజర్ రమణ, వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ, గ్రామ ఉద్యాన సహాయకురాలు పావని,రైతులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ ఆనాడే బాహుబలిగా పుట్టాడు

- గోరంట్లలో తారక రాముని జయంతి వేడుకలు ఆదరహో - మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు - ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ
- పాల్గొన్న మాజీ మండల కన్వీనర్ సోమశేఖిర్, మండల అగ్ర నేతలు

జయంతి వేడుకలు నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అగ్ర నేతలు

గోరంట్ల, మే 28 ప్రభాతవార్త

దివంగత నేత ఎన్‌టి రామారావు జీవితం ఒక మైలు రాయని తన నటనా జీవితంలో 302 సినిమాలు, 275 హిట్లు, 23 సినిమాలు 365 రోజులు, 94 సినిమాలు 300 రోజులు, 185 సినిమాలు 175 రోజులు, రిపీట్ రన్‌లో 100 రోజులు 28 సినిమాలు, రిపీట్ 50 రోజులు 52 సినిమాలు, 48 పౌరాణికాలు, 18 చారిత్రకాలు, 17 మార్లు కృష్ణునిగా 32 సార్లు డ్యుయల్, 18 స్వీయదర్శకత్వం, 95 మంది దర్శకులు, 35 సంవత్సరాల సినీజీవితం, తెలుగు దేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టడం ప్రపంచ రికార్డ్, 3 మార్లు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాల రాజకీయ జీవితం, తెలుగునేలపై 100 సంవత్సరాల క్రితమే పుట్టిన బాహుబలి ఎన్టీఆర్ అని మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఎన్టీఆర్ జీవిత చరిత్ర గురించి వివరించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా ఎన్‌టి రామారావు జయంతి వేడుకలను మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి నేతృతంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి జయహో ఎన్టీఆర్ అంటూ నినాదాలతో మార్మోగించారు. అనంతరం పట్టణ బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖిర్, నిమ్మల శ్రీధర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, నాగేనాయక్, సుబ్బారెడ్డి, మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, మాజీ జెడ్‌పి టిసి గోపాల్‌రెడ్డి, ఉమర్‌ఖాన్, అజంతుల్లా, మేకల జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, షామీర్‌బాష, తది తరుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రభుత్వాసుపత్రిలో పాలు బ్రెడ్లు పంపిణీ : ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేసి తమ సేవాబావాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు సోమ శేఖర్, బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, తదితరులు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు రాజకీయ చరిత్ర గురించి కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బెల్లాలచెరువు చంద్ర, నాగమణి, గుత్తా ఆంజనేయులు, గట్టు చంద్రశేఖ ర్‌రెడ్డి, బాచన్నపల్లి ఆంజనేయులు, రవినాయక్, మల్లాపల్లి మహమ్మద్, ఆగిశం నాగరాజ్, మాజీ ఉపసర్పంచు సుబ్బరాయుడు, పాలస ముద్రం మనోహర్, వెంకటరెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, వాల్మీకి సోమశేఖర్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, టైలర్ లక్ష్మీనర సింహ, తిప్పరాసుపల్లి రాజా, బొబ్బిలి రాము, ఎస్‌వి నారాయణ, బండా మహేష్, వార్డు మెంబర్ రామచంద్ర, నిమ్మల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపిన మహనీయుడు ఎన్టీఆర్

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ - ఎన్టీఆర్ జీవితం ఆదర్శప్రాయం జిల్లా ఎస్పీ

పుట్టపర్తి(కలెక్టరేట్), మే,28,ప్రభాతవార్త

తను నటన ద్వారానే కాకుండా పాలన దక్షతతో పేద ప్రజల్లో ఆత్మ విశ్వాసం నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కొనియాడారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్ దివంగత నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగారని, ముఖ్యమంత్రి అవ్వ గానే ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాన్ని ప్రవేశపెట్టి జనోద్ధారు డిగా నిలిచిపోయారు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచే యాలని ఆయన సూచించారు. ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజ లకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించిందన్నా రు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సామాజిక న్యాయం, వికేంద్రీకరణ మరియు ప్రజాకేంద్రీకృత పరిపాలన, అన్నిటికంటే ముఖ్యంగా పేదలందరికీ పక్కఇళ్ళ నిర్మాణం,రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక మార్గదర్శక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టార న్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో హిందూపురం నియోజకవర్గం లో పలు పర్యాయాలు గెలిచి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలించారన్నారు. తండ్రి ఆస్తిలో మహిళలకు హక్కు ఉండే విధంగా కృషి చేశారన్నారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని, పట్వారి వ్యవస్థను రద్దు చేశాడ న్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దివంగత ఎన్.టి. రామారావు జీవితం ఆదర్శప్రాయం అన్నారు. ఎన్టీఆర్ మంచి పరిపాలన దక్షుడని, తెలుగు భాష పైన మంచి పట్టు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. 1983లో టిడిపి పార్టీ స్థాపించి కొద్ది నెలల్లోని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాడని పేర్కొన్నారు సాంఘిక వసతి గృహాలను, గురుకులాలను ప్రవేశపెట్టిన మహనీయుడని తెలిపారు. ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించింది. అంతకు మునుపు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, సోము కోటి ఆది, వై శ్రీనివాసులు, నారాయణ, శంకర, ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

- ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు భారీ స్థాయిలో వేడుకలు

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, మే 28 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఆ తర్వాత కేక్ కట్ చేసే సంబరాలు చేసుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెడ్‌పి కార్యాలయం వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడని తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన పేరు చిరస్థాయిగా వుంటుందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు దశాదిశ నిర్దేశించిందన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత ప్రజాభిమానం చూరగొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు సరిపూటి సూర్య నారాయణ, టిడిపి యువనాయకులు సుందర్, బోయపాటి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గోపాల్‌గౌడ్, వన్నూరప్ప, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్‌నాయుడు, టిడిపి నాయకుల భక్తవత్సలనాయుడు, రూపను గుడి రవిరాయల్, హేమంత్‌గౌడ్, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, బోయపాటి బాలప్ప, మనోహర్, శ్రీనివాస్‌గౌడ్, మనోహర్ నాయుడు, రామకృష్ణ, డాక్టర్ హరి, జయరాంనాయక్, శ్రీదేవి, డిష్ గోపాల్, ఎన్‌బికె నారాయణస్వామి, డిష్ గోపాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి నందమూరి తారకరామారావు

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, మే 28 ప్రభాతవార్త

పేదల పాలిట పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని నూతన కూరగాయల మార్కెట్ వద్ద వున్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జె.సి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడు గు, బలహీన వర్గాల కోసం నందమూరి తారకరామారావు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్‌టి రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

వైఎస్.జగన్ మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబ శివారెడ్డి

శింగనమల, మే 28 ప్రభాతవార్త

.తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ఆర్ సిపి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇ టీవల విజయవంతంగా నిర్వహఇంచిన ఎన్ఆర్ఐ గ్లోబల్ కనెక్ట్ పర్యటన వివరాలను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వివరించారు. వైఎస్ఆర్‌సిపి పట్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రవాసాంధ్రులు చూపిన మద్దతు, ప్రేమ, అభిమానం పట్ల అధినేత హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పార్టీకి ఉన్న విశ్వసనీయతను గత జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు చేసిన మేలును కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్క ఎన్ఆర్ఐకి ఆయన ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.